

ఇటీవల జరిగిన రాష్ట్ర
ప్రభుత్వ సలహాదారు
శ్రీ కె.వి.పి. రామచంద్రరావు
కుమారుని వివాహ
దృశ్యమాలిక



## అటు...ఇటు తిరుగుతున్న నయనతార



చంద్రముఖి చిత్రంతో దశ తిరిగిన నయనతార ఇప్పుడు తమిళంలోను, తెలుగులోను యమ బిజీగా ఉంటోంది. చంద్రముఖి చిత్రంలో ఆమె సెకండ్ హీరోయిన్ అయినప్పటికీ ఆమె పాత్ర ప్రేక్షకులకు నచ్చటంతో నయనతారకు క్రేజ్ పెరిగింది. రజనీకాంత్ హీరోగా నటించిన ఈ చిత్రం తెలుగులో కూడా వందరోజులకుపైగా ఆడటంతో నయనతారపై తెలుగు సినీ నిర్మాతల దృష్టి పడింది. తమ చిత్రాల్లో నయనతారను బుక్ చేసుకునేందుకు పోటీపడుతున్నారు. ఇప్పుడు నయనతార రెండు తెలుగు చిత్రాల్లో నటిస్తోంది. వెంకటేశ్ సరసన ఒక చిత్రంలోను, బాలకృష్ణ సరసన మరో చిత్రంలోను నటిస్తోంది. తమిళంలో ఆమె నటించిన అయ్య చిత్రం ఘనవిజయం సాధించింది. రజనీకాంత్ సరసన చంద్రముఖి చిత్రంలో  నటించే అవకాశం ఆమెకు లభించింది. ఈ చిత్రం సూపర్‌హిట్ కావడంతో తమిళంలో ఆమెకు అవకాశాలు తన్నుకు వస్తున్నాయి. దాంతో ఆమె కొన్ని తమిళ చిత్రాల్లో నటిస్తోంది. మరోవైపు తెలుగు చిత్రాలు కూడా చేతికిరావడంతో ఇప్పుడు నయనతార ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి పరుగులు తీస్తోంది. కేరళ నుంచి చెన్నైకి, అక్కడ నుంచి పాటల సీన్‌కోసం న్యూజిలాండ్‌కు వెళ్ళింది. అక్కడ నుంచి ఆస్ట్రేలియాకు మళ్ళీ చెన్నైకి తిరిగివచ్చింది. ఇలా బిజీ షెడ్యూల్‌తో ఉన్న నయనతార తన పారితోషికాన్ని కూడా ఎక్కువగానే పెంచినట్లు వార్త.







